క్లుప్తంగా

'సిరికొండపై చిన్నచూపు'

సిరికొండ: సిరికొండ మండలంపై తెలంగాణ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని జనసేన జిల్లా నాయకులు ధరావత్ నరేందర్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. నూతనంగా ఏర్పాడిన మండలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, చంద్రశేఖర్, రాజు, పరమేశ్వర్, ప్రశాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సవారీబంగ్లా షెడ్డు ప్రారంభం

తలమడుగు: మండలంలోని మందగూడలో జెడ్పీ నిధులతో నిర్మించిన సవారీబంగ్లా షెడ్డును ఆదివారం జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్, జంగుబాయ్, ఉప సర్పంచ్ దేవురావు, హనుమంతు, వెంకన్న యాదవ్, సుభాష్, గంగారం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

బోథ్: మండల కేంద్రంలోని 8వ, 10వ వార్డుల్లో సీసీరోడ్డు పనులను సర్పంచ్ గొర్ల సురేందర్ ఆదివారం ప్రారంభించారు. ప్రతివీధిలో సీసీ రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్ట పల్లవి భూమేశ్, వార్డు సభ్యులు సీహెచ్ వెంకటేశ్, రవీందర్ గౌడ్, జంగం అరవింద్, వడ్ల ప్రభాకర్, పంజా అడెల్లు, భోజన్న, శంకర్, గొల్లమాడ భూమన్న పాల్గొన్నారు.

ఆదివాసీ యువత ఉద్యోగాల్లో రాణించాలి



సన్మానిస్తున్న సర్పంచులు

ఇంద్రవెల్లి: ఆదివాసీ యువత ప్రభుత్వం ఉద్యోగాల్లో రాణించాలని కేస్లాపూర్ రాయిసెంటర్ సార్‌మేడీ, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్ అన్నారు. ఇంద్రవెల్లి మండలం నుంచి 12 మంది ఆదివాసీ యువకులు పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించడంతో ఆదివారం కేస్లాపూర్ నాగోబా దర్బార్‌హాల్‌లో మండల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి సర్పంచ్‌లు కినక జుగాదిరావ్, కుడే కైలాష్, తుంరం లక్ష్మణ్‌రావు, యేర్మ జాకేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం



ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

నార్నూర్: ఆర్మీ జవాన్‌గా విధుల్లో చేరి తొలిసారిగా గ్రామానికి వచ్చిన ఆర్మీ జవాన్ రాథోడ్ అనిల్‌కు నాగల్‌కొండ గ్రామస్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా ఇంటివరకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునీత నారాయణ్, ఉప సర్పంచ్ అజ్జు, శ్రీసంత్ సేవా సమితి అధ్యక్షుడు సందీప్ రాథోడ్, ఉపాధ్యక్షుడు సుభాష్, జితేందర్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ టికెట్ భరత్ చౌహాన్‌కు ఇవ్వాలి'

ఉట్నూర్‌రూరల్: కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ టికెట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భరత్ చౌహాన్‌కు ఇవ్వాలని నాయకులు జాదవ్ సురేశ్ కోరారు. ఆదివారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. గత 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్‌లో ఉంటూ.. పార్టీ జెండా మోస్తూ.. వివిధ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. భరత్ చౌహాన్‌కు టికెట్ ఇస్తే ఆయన గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో ప్రేం, రాథోడ్ చిన్న, కేశవ్, విరేందర్, తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులను బెదిరిస్తే ఊరుకోం'

జైనథ్: సమ్మెలో ఉన్న కార్మికులను బెదిరిస్తే ఊరుకోమని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు అన్నారు. ఆదివారం జైనథ్ మండల కేంద్రంలో మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, పెండింగ్ జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం వేధించడం సరికాదన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం: 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఉద్యోగులు సురేందర్, నాగనాథ్, సుభాష్, ఇబ్రహీం, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



బజార్‌హత్నూర్ ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



జాతర్లలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

బజార్‌హత్నూర్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండగా.. మరో వైపు జీవాలకు, ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. మండలంలోని పలు గ్రామాల్లో, పంట చేనుల్లో విద్యుత్ తీగలు నేలను తాకుతూ వెళుతున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రస్తుతం మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. కొలారి, బజార్‌హత్నూర్, బలాన్‌పూర్, గిర్నూర్, పిప్రి గ్రామాల పరిధిలో గల 33 కేవీ విద్యుత్ స్తంభాలు ఇటీవ కురిసిన భారీ వర్షానికి నేలకొరగడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. మండలంలో దేగామ, బజార్‌హత్నూర్ సబ్‌స్టేషన్లు ఉండగా.. వాటి పరిధిలో 64 గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతోంది. అందుగూడ, కొత్తగూడ, చింతక్రర, గిరిజాయి, డేడ్ర, ఉమర్ద, మాన్కపూర్, హర్కయి, చిన్నుమియతండా, రతన్‌గూడ, శ్యాంరావ్‌గూడ, అనంతపూర్, కొత్తపల్లి, మోహద, టెంబి, మంజరంతండా, ధరంపూరి గ్రామాలు అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉండడం, విద్యుత్ స్తంభాలు నల్లరేగడి నేలల్లో ఉండటంతో భారీ వర్షాలకు నేలకు ఒరుగుతున్నాయి. దీంతో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ.. ప్రజలకు, జీవాలకు ప్రాణ సంకటంగా మారాయి. అంతే కాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ కంచెలు లేక పోవడంతో ప్రజలు ప్రమాదాల భారిన పడుతున్నారు.

సరఫరాలో అంతరాయం



మండలంలో ఎక్కడ గాలి వీచిన విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడి, వదులుగా ఉన్న వైర్లు ఒకదానితో ఒకటి తగిలి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. అధికారులు స్పందించి విద్యుత్ తీగల వెంట ఉన్న చెట్లను తొలగించాలి.

– పద్వల్ రాజు, చందునాయక్‌తండా

తీగలు సరి చేస్తాం



ఎక్కడ కొత్త స్తంభాలు అవసరమో.. అక్కడ కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తాం. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేసి మరమ్మతులు చేపడుతాం. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తాం.

– సత్యనారాయణ ఏఈ విద్యుత్ శాఖ బజార్‌హత్నూర్

అభివృద్ధి పథంలో గ్రామాలు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 60 ఏళ్లు పాలించి, ఎలాంటి అభివృద్ధి చేయని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను తరిమికొట్టాలన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు, విద్య, వైద్యం, హరితహారం కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేశ్, సర్పంచ్ గంగారం, ఉప సర్పంచ్ జయంత్, గంగారెడ్డి పాల్గొన్నారు.

కుమురం భీం ఆశయ సాధనకు కృషి

బేల: రాష్ట్ర ప్రభుత్వం కుమురం భీం ఆశయ సాధనకు కృషి చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలోని మశాల(బి)లో కుమురం భీం విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ చేశారు. కుమురం భీం విగ్రహ ప్రతిష్టాపనకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఏజెన్సీలో గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించి, రైతుబంధు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బండి సుజాత సుదర్శన్, సర్పంచ్ కోట్నాక్ భీంరావు, బత్తుల సుదర్శన్, మెస్రం శంభు, శడమకే రాజు, బండి రవీందర్, నందు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామన్న

ఆదిలాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని మంగమఠం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో రూ. 50 లక్షల సీజీఎఫ్ నిధులతో చేపట్టనున్న గాలిగోపురం, షెడ్డు, శిఖరం నిర్మాణాలకు భూమిపూజ చేశారు. జైనథ్ ఎంపీపీ గోవర్ధన్, కౌన్సిలర్లు ప్రకాష్, అశోక్ స్వామి, బండారి దేవన్న, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇంటి స్థలాలకు భూమిపూజ

ఆదిలాబాద్‌టౌన్/ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ జర్నలిస్టులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాల కల నెరవేరింది. మావల మండల పరిధిలోని బట్టి సావర్గాం గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే జోగు రామన్న ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్, గోవర్ధన్, బోథ్ ఎంపీపీ శ్రీనివాస్, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

ఇచ్చోడ: బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని మాదపూర్‌లో మాట్లాడారు. మూడోసారి కూడా ప్రజలకు బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, కన్వీనర్లు కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, గాడ్గే సుభాష్, శివకుమార్‌రెడ్డి, పాండురంగ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..

తాంసి: మండలంలోని పొన్నారి సంకట్ మోచన్ హనుమాన్ ఆలయంలో ఆదివారం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందిస్తామన్నారు. గ్రామ సర్పంచ్ అశోక్, వైస్ ఎంపీపీ రేఖ, నాయకులు లింగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, అశోక్, రమణ, ఆనంద్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిల్‌జాదవ్

గ్రామాలను అభివృద్ధి చేస్తా

తలమడుగు: ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని కుచులపూర్, ఉండమ్, లింగి గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారిక కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో విజయ డైయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాటిపెల్లి వసంత్‌రెడ్డి, సునీత రెడ్డి, కేదేరేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

కైలాస్‌నగర్: యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. అగ్నిపథ్‌లో దేశ జవాన్లుగా ఉద్యోగాలు సాధించిన కొండ్ర అనిల్, శివ శంకర్‌రెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికై న ఓరుగంటి పృథ్వీరాజ్‌లను ఆదివారం ఆయన నివాసంలో సన్మానించారు. అలాగే ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పథకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులకు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ కోచ్ కొమ్ము కృష్ణ, గజు, రాకేశ్, వినోద్, దాస్, పీఈటీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న జోగు ప్రేమేందర్

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: ఆర్మీలో 24 ఏళ్ల పాటు ఉద్యోగ విరమణ పొందిన వెంకటస్వామి, పీజీహెచ్‌ఎంగా పదోన్నతి పొందిన రాపర్తి నరేశ్ దంపతులను మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నువార్ రాజు, పట్టణ అధ్యక్షుడు నాందేవ్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

బోథ్: మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఆదివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. తెలంగాణ సాంప్రదాయాలను గౌరవిస్తూ సీఎం కేసీఆర్ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

బోథ్: సీఎం కేసీఆర్ ప్రవేపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని చింతల్‌బోరి పరిధిలోని పెద్దగూడ గ్రామస్తులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎంపీపీ శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆదివాసీల అభ్యున్నతి కోసమే ఆదివాసీ సేన

గుడిహత్నూర్: ఆదివాసీల అభ్యున్నతి కోసమే ఆదివాసీ సేన ఏర్పాటైందని ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావ్ మోకాశి అన్నారు. మండలంలోని రాఘాపూర్‌లో వాటర్ ప్లాంట్, అనియత విద్యా కేంద్రాన్ని ఎల్ఐసీ అడ్మినిస్ట్రేటీవ్ మేనేజరు కిరణ్‌కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ఆదివాసీ సేన ఏర్పాటైందన్నారు. రాఘాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని రాత్రిబడిని నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో పీపుల్ ఫర్ ఇండియా ఫోరం జిల్లా కన్వీనర్ గణేశ్, సీఐ చంద్రశేఖర్, ఎస్సై ఇమ్రాన్, కుమ్రం అనిల్, ఉయిక రవి, కోట్నక తిరుపతి, కోటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోవ దౌలత్‌రావ్ మోకాశి

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

తాంసి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎస్సీ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంరం కోటేష్ అన్నారు. ఆదివారం భీంపూర్ మండలంలోని అంతర్గాంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలకు ప్రతినెల రూ. 2500, గ్యాస్ సిలిండర్ రూ.500, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, నరేశ్, అశోక్, కరుణాకర్, రాజు, గణేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతుల సంక్షేమానికి కృషి

ఆదిలాబాద్: రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, అసెంబ్లీ నియోజకవర్గం బద్దం లింగారెడ్డి అన్నారు. నిజామాబాద్‌కు పసుపు బోర్డు కేటాయించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిజామాబాదులో పసుపు బోర్డు కల నెరవేరిందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతుల కల సాకారం అయిందన్నారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు సుహాసిని రెడ్డి, జోగు రవి, లాలా మున్న, లోక ప్రవీణ్ రెడ్డి, జ్యోతి రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.



మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సభను విజయవంతం చేయండి

తాంసి: జిల్లా కేంద్రంలో ఈనెల 10న నిర్వహించే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సభకు ప్రజల అధిక సంఖ్యలో తరలిరావాలని బోథ్ ప్రబారి కొంగ సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, కిషన్, పొచ్చన్న, రాకేశ్ పాల్గొన్నారు.

కార్మికులకు రిటైర్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

ఎదులాపురం: సీసీఐ ఫ్యాక్టరీని నడిపించి, కార్మికులకు రిటైర్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ డిమాండ్ చేశారు. సిమెంట్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సమావేశాన్ని ఆదివారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర అనుమతిస్తే ఫ్యాక్టరీని తెరిపించవచ్చన్నారు. జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ విషయాన్ని కేంద్ర దృష్టికి తీసుకెళ్లి సీసీఐ పునరుద్ధణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, ఉప ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, కాళిదాసు, ఆశన్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్. విలాస్

కులవృత్తిదారులను ఆదుకోవడమే లక్ష్యం

ఇచ్చోడ: బీసీ కులవృత్తిదారులను ఆదుకోవడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో 31 మంది బీసీ కులవృత్తుల వారికి రూ. లక్ష చొప్పున చెక్కులు అందచేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం ఒక్కక్కరికి రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు గాడ్గే సుభాష్, శివకుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, పాండురంగ్, ఎంపీడీవో రాంప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

నేరడిగొండ: బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీమ్‌లతో ప్రజల్లోకి వస్తుందని, అవి నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉపాధ్యక్షుడు ఏలేటి మహేందర్ రెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ సమాద్, అల్లూరి శివారెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

బోథ్: మండలంలో బీసీబంధు పథకానికి ఎంపికైన 35 మంది లబ్ధిదారులకు ఆదివారం ఎంపీపీ తుల శ్రీనివాస్ చెక్కులు అందజేశారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ పేదవర్గాలకు న్యాయం చేసేందుకు బీసీబంధు ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, బండారి శ్రీధర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్, అల్లకొండ ప్రశాంత్, మహిపాల్, జిట్ట శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.



నేరడిగొండ: చెక్కు అందజేస్తున్న ఎంపీపీ సజన్

గుడిహత్నూర్: మండలానికి మంజూరైన బీసీబంధు చెక్కులను ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. 16 మంది లబ్ధిదారులకు ఎంపీడీవో అరుణ అందజేశారు. ప్రభుత్వ అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భరత్, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, డోంగర్‌గావ్ ఉప సర్పంచ్ సమీనా తాహేర్‌ఖాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలానికి చెందిన 22 మంది బీసీ లబ్ధిదారులకు రూ. లక్ష రూపాయలు చొప్పున చెక్కులను ఆదివారం జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో దీలిప్, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్‌రెడ్డి, బాబుఖాన్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం బీసీబంధు లబ్ధిదారులకు ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్‌ల చెక్కులు పంపిణీ చేశారు.



బోథ్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్



ఇచ్చోడ: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కార్యక్రమంలో ఎంపీవో వినోద్, సర్పంచ్‌లు సంఘం మండల అధ్యక్షుడు లింబాజీ, రాజన్న, హనుమాన్ దాస్, నరేందర్ పాల్గొన్నారు.

సిరికొండ: రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని బీఆర్ఎస్ మండల నాయకులు ఓరగంటి పెంటన్న అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో బీసీబంధు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందుర్ అమృత్ రావు, ఎక్బాల్, సూర్యకాంత్, సూర్యకాంత్, అధికారులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

బోథ్: మండలంలోని పట్నాపూర్ రాయిసెంటర్ నూతన కమిటీని ఆదివారం పట్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆడెం భీంరావ్, పట్నాపూర్ సార్మేడిగా మడావి భీంరావ్, బంక గంగయ్య, ఉప సార్మేడిగా మడావి శ్రీనివాస్, గీతాదర్, ఖజనాధర్, రాయిపట్లల్ మోక్షల్, దుర్వ విశ్వేశ్వర్ రావ్, సలహాదారులుగా పంద్రం శంకర్, మాడావి లాల్‌దేవ్, తొడసం భూమన్న, మండాడి నాగోరావ్, ఆడెం పొల్లన్న, ఆడెం నాందేవ్‌లను ఎన్నుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ఆదివాసీల అభివృద్ధికి పాటు పడాలని న్యాయవాది పంద్రం శంకర్ అన్నారు.

న్యాయశాఖ ఉద్యోగుల సహకార సంఘం..

ఆదిలాబాద్‌టౌన్: న్యాయశాఖ ఉద్యోగుల సహకార సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహజన్ రఘునందన్, ఉపాధ్యక్షుడిగా బైరెడ్డి జగ్‌జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టేకుల అశోక్, కోశాధికారిగా జాడి పరమేశ్వర్, డైరెక్టర్లుగా మంజుల, నందన, పర్వేజ్ హైదర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు

ఇంద్రవెల్లి: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని లెక్చరర్ మాదాసు మధుకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కేస్లాపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో హై డ్రీమ్స్ కం ట్రూ సొసైటీ ఆధ్వర్యంలో మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రణాళికబద్ధంగా చదివితే విద్యార్థులు ఆశించిన ఫలితాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కుంర సాయికృష్ణ, సభ్యులు నగేశ్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మధుకర్